జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 23-4-2025 పేజీలు : 11

## ఉద్యమ పార్టీకి ఇరవై ఐదేళ్లు

- స్వర్ణయుగాన్ని తలపించిన కేసీఆర్ పదేళ్ల పాలన
- తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్
- తెలంగాణా ప్రజలకు అండా-గులాబీ జెండా
- 27న గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలి
- మహా కుంభమేళా తలపించే విధంగా బిఆర్ఎస్ రజతోత్సవ సభ
- సుంకె రవిశంకర్‌మాజీ ఎమ్మెల్యే

7





# ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు ఆరో స్థానం

కరీంనగర్, ఏప్రిల్ 22:
ఇంటర్మీడియేట్ పరీక్షల ఉత్తీర్ణతలో జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆరో స్థానంలో నిలిచింది. జిల్లాలో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు 13,922 మంది పరీక్షలు రాయగా, 10,276 మంది ఉత్తీర్ణులయ్యారు. 73.81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 16,264 మంది పరీక్షలకు హాజరు కాగా 11,358 మంది ఉత్తీర్ణులయ్యారు. 69.84 శాతం ఉత్తీర్ణత సాధించారు. వొకేషనల్ విభాగంలోనూ జిల్లా మంచి ఫలితాలనే సాధించింది. వొకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 1,530 మంది పరీక్షలు రాయగా 783 మంది, రెండో సంవత్సరం విద్యార్థులు 1265 మంది పరీక్షలు రాయగా 816 మంది ఉత్తీర్ణులయ్యారు. వొకేషనల్ విభాగంలో జిల్లా రాష్ట్ర స్థాయిలో 25వ స్థానంలో నిలిచింది. ఇంటర్ రెండో సంవత్సరంలో ఉత్తీర్ణులయిన 10,276 మందిలో 5413 మంది బాలికలు, 4863 మంది బాలురు ఉన్నారు. మొదటి సంవత్సరం 11,358 మంది ఉత్తీర్ణులు కాగా, వారిలో 6002 మంది బాలికలు, 5356 మంది బాలురు ఉన్నారు. రెండు సంవత్సరాల ఫలితాల్లోనూ బాలికలే పై చేయి సాధించారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో కరీంనగర్ జిల్లాకు ఐదవ స్థానం దక్కగా, ఈ సారి ఒక్క స్థానం దిగజారింది. ఉత్తీర్ణత శాతం పెరిగినా ఇతర జిల్లాల్లోనూ ఫలితాలు మెరుగవడంతో జిల్లాకు ఆరోస్థానం దక్కింది.

### ఎమ్మెల్యేతో తమకు ప్రాణభయం..

## రక్షణ కల్పించండి

**కౌశిక్ రెడ్డి పై సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**



11

జమ్మికుంట, ఏప్రిల్22 (ప్రజాజ్యోతి ):
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తూ తన భర్త మనోజ్ రెడ్డి ని బెదిరింపులకు గురిచేస్తున్నాడంటూ కట్టా ఉమాదేవి అనే మహిళా హన్మకొండ సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈనెల 21 ఫిర్యాదు చేయగా మంగళవారం సుబేదారి పోలీస్ స్టేషన్ పోలీసులు ఆమె ఇచ్చిన ఫిర్యాదు రిజిస్ట్రేషన్ చేశారు.

### పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల

## లబ్ధిదారుల ఎంపిక

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి

6 లో..



## ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

**చొప్పదండి,ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి):**
మంగళవారం వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు.ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల చొప్పదండి లో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి టి.విష్ణువర్ధన్ 979 మార్కులు , ఏ సౌమ్య 928 మార్కులు సాధించారు. రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో వైష్ణవి 460 మార్కులు, ఎంపీసీ సెకండ్ ఇయర్ లో సంతోష్ 983 మార్కులు సాధించారు. విజయం సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ లు శరత్ బాబు, సుధాకర్ అభినందించారు.

## ఖని లో ఘనంగా లెనిన్ జయంతి వేడుకలు

**గోదావరిఖని, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మార్క్సిస్ట్ నేత లెనిన్ 155వ జయంతి వేడుకలు ఘనంగా ర్వహించారు.మంగళవారం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎం ఎల్



న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం జరిగిన సభలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ లెనిన్ 1870 ఏప్రిల్ 22 లో రష్యాలో ఓల్గానది ఒడ్డున ఒక చిన్న పట్టణంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడన్నారు.కష్టపడుతూచదువుకుంటూనేమార్క్సిజన్నిఅధ్యయనంచేశారని,కార్మికవాడలు,గ్రామీణప్రాంతాలు,పరిశ్రమలుఉన్న ప్రాంతాలలోతిరుగుతూప్రజలవద్దకువెళుతూవిషయాలు తెలుసుకున్నారని,వారికి సంబంధించిన రచనలు చేసేవాడన్నారు.రష్యా విప్లవాన్ని ఆదర్శంగా తీసుకొని భారతదేశంలో అనేక విప్లవాలు వెల్లివేత్తయని,నాటినుండి నేటి వరకు అనేక ఆందోళన కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు విముక్తి కలిగించామని,అదే మార్గంలో సిపిఐ (ఎం ఎల్) ప్రయాణిస్తుందని,మార్క్సిస్టు మావో ఉపాధ్యాయులు లెనిన్ పోరాట స్ఫూర్తితోసమసమాజస్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్అధ్యక్షతనజరిగినఈసభలోపార్టీ,ప్రజాసంఘాలనాయకులుబి.అశోక్,చిలుకశంకర్,ఐ.రాజేశం,కొల్లూరిమల్లేష్,పైడిపల్లిరమేష్,కొండ్రమొగిలి,ఎడ్లరవికుమార్,సమ్మెటతిరుపతి,పెరుకవెంకటస్వామి,రమేష్,సదయ్య,దుర్గంపోచయ్య,నారాయణ,ప్రవీణ్,ప్రేమ్ కుమార్,లక్ష్మి,సుజాత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు బేసిమెంట్ బిల్లు మంజూరు

**రామగిరి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) :**రామగిరి మండలంలోని రత్నపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా గాదె రజిత, కొప్పుల కౌసల్య, బీముని రామలకు ఇంటి బేసిమెంట్ బిల్లులు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. “ఇది నిజమైన ప్రజా పాలనకు నిదర్శనం. సొంత ఇల్లు కలగా మిగలకుండా, నిజం కావడానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది,” అని లబ్ధిదారులు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల గ్రామీణ ప్రజలకు మేలు జరుగుతోందని, ఇది అభివృద్ధికి బాటలు వేస్తోందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండు అంజన్న, మాజీ సర్పంచ్ కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ కోడారి సాది, కాంగ్రెస్ సీనియర్ నేతలు కొప్పుల శ్రీపాద రావు, కొప్పుల రాంచంద్రరావు, యూత్ కాంగ్రెస్ నాయకులూ బోగే ప్రకాష్, మట్ట రాజ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, స్థానిక నాయకులు బ్రహ్మాచారి, చక్రి, గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# ప్రపంచంలోనే అతి పురాతన మతం హిందూమతమే

**-ప్రముఖ రచయిత వడ్డి విజయ సారది**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):**
హిందూ మతం ప్రపంచంలోనే అతి పురాతన మతంగా విరసిల్లుతుందని , హిందూ మత చరిత్ర అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల మీద ఆధారపడి ఉందని ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి అన్నారు. కరీంనగర్ పట్టణం మళయాల సద్గురు గీతామందిర మఠంలో సద్భావన సదస్సు జరిగింది.ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ హిందూ మతం చరిత్ర భారతదేశ రాతియుగం నుండి ఉనికి చాటుతుందన్నారు. 7వ శతాబ్దంలో పుట్టుకొచ్చిన ఇస్లాం కేవలము 100 సంవత్సరాల్లోనే మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించిందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలలో రాజు ఓడింపబడి అతను ఏ మతాన్ని ఆచరిస్తే,ఆ దేశ ప్రజలందరు అదే మతం స్వీకరించే పరిస్థితి ఉండేదని , కాని భారతదేశం ఇందుకు భిన్నంగా ఉండేదని,రాజు డించబడ్డప్పటికి,ప్రజలు మతం మారలేదన్నారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని , భారతదేశం అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల సమన్వయంగా అనేక పునాదులతో ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేద కాలంలో హిందూ మతం , బౌద్ధమతం, జైన మతాలు విరసిల్లాయన్నారు. అనంతరం గుప్త సామ్రాజ్య కాలాన్ని పురాణాల కాలంగా పిలిచేవారని, ఈ కాలం. హిందూ మత చరిత్రలో సువర్ణ కాలంగా వ్యవహరింపబడిందని పేర్కొన్నారు.ఈ ాలంలోనేసమాఖ్య,యోగ,న్యయ, వైశేషిక, మిమాంస,వేదాంతఅనే ఆరుహిందూ వేదాంత శాస్త్రాలు ఉద్భవించాయన్నారు. ఎంతో చరిత్రకలిగినహిందూధర్మాన్ని,హిందూభావజాలాన్నిపెద్దలుతమపిల్లలకుతమఅందించాల్సినఅవసరంఉందన్నారు.,హిందూధర్మం,సంస్కృతి,సంప్రదాయాలనుఅందించకుండా,ఆస్తులనుసంపాదించటంలో,వస్తుప్రపంచంపై మక్కువ పెంచుకోవటం అనర్థాలకు మూలంఅవుతుందన్నారు.ఇట్టిప్రోగ్రాంలోసద్భావనసదస్సునిర్వాకులుఅశోక్‌రావు,ఆర్ఎస్ఎస్జిల్లాసంఘచాలక్‌సిఎ.డి.నిరంజనాచారి,ఎలగందుల సత్యనారాయణలతో పాటు 65 మందిపురప్రముఖులుపాల్గొన్నారు.

# భవిత కేంద్రం సందర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):**
రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులతో ముచ్చటించారు. టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. టైం టేబుల్, సిలబస్ ప్రకారం భవిత కేంద్రం నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున భవిత కేంద్రాలకు అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్, సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. ప్రతి భవితా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిత కేంద్రం పరిధిలోని వి.వోలు సందర్శించి సేవలను పరిశీలించాలని అన్నారు.**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన కలెక్టర్:**రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. 100 శాతం ఇండ్లు స్లాబ్ లెవెల్ కి చేరేలా లబ్దిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. **ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన** :గంగాధర మండలం దేశరాజుపల్లి గ్రామంలో




ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం, ప్యాడి క్లీనర్ పనితీరును పరిశీలించారు. ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాలు ధాన్యాలను వేరువేరు కల్లాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈఓ వేణు కుమార్, ఐ.ఈ.ఆర్.పి తిరుమల దేవి, ప్రధానోపాధ్యాయులు పద్మజ, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇంటర్ బైపీసీలో 991 మార్కులతో నల్ల హర్షిత విశిష్ట ప్రతిభ

**రామగిరి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) :**
పెద్దపెల్లి జిల్లా రాఘవపూర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ లో చదువుతున్న సీనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విద్యార్థిని నల్ల హర్షిత 991 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన పద్మశాలి కుటుంబానికి చెందిన నల్ల శ్రీనివాస్, రజిత దంపతుల పెద్దకూతురైన హర్షితకు ఈ అద్భుత ఫలితానికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.ప్రస్తుతం హర్షిత కరీంనగర్‌లో



నిట్ పరీక్ష కోసం కోచింగ్ తీసుకుంటోంది. ఆమె లక్ష్యం ఎంబీబీఎస్ సీటు సాధించి, వైద్య రంగంలో ప్రవేశించిడాక్టర్‌గా సేవలందించడమే. అదే పట్టుదలతో నిట్‌లో మంచి ర్యాంకు సాధించాలని ఆశిస్తోంది. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కొలిపాక సారయ్య, కార్యదర్శి పరికిపండ్ల కోటేశం హర్షితను ప్రత్యేకంగా అభినందించారు. హర్షితకు భవిష్యత్తులో అన్ని విజయాలు అందాలని ఆకాంక్షించారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరంగా కొనుగోలు చేయండి: కలెక్టర్ శ్రీహర్ష

- ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- కేంద్రాలనూ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**రామగిరి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** జిల్లాలో యాసంగి పంట సీజన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం రామగిరి మండలంలోని బేగంపేట, నవాబుపేట, కల్వచర్ల గ్రామాలలో ఐకేపి ద్వారా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుతో కలసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ, "రైతుల శ్రమ వృథా కాకుండా, నాణ్యమైన ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరపాలి" అని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్లు, తేమ కొలిచే యంత్రాలు, వెయింగ్ మెషిన్లు, టార్పాలిన్ షీట్లు లాంటి అవసరమైన వసతులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం తేమ శాతం పరిశీలించిన తర్వాతనే కొనుగోలు చేయాలని, నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోలు ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యమే సరఫరా కావాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఏపీఎం సంధ్యారాణి, సీసీ లు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులను అభినందించిన ఎంఈఓ హరికృష్ణ



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22, (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులను ఎల్లారెడ్డిపేట ఎంఈఓ హరికృష్ణ అభినందించారు. విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రాజన్నపేట గ్రామానికి చెందిన నమిలికొండ దేవయ్య-సంతోషి కుమార్తె ఏంజెల్ గత నెలలో నిర్వహించిన రంగోత్సవం కలరింగ్ లో జాతీయస్థాయిలో మొదటి బహుమతి సాధించింది. మండల కేంద్రానికి చెందిన కులేరి దీప్తి కుమార్-మౌనిక కుమార్తె జెస్సికా స్వీటీ స్కెచ్చింగ్ లో అంతర్జాతీయ స్థాయి బహుమతి రాగా. కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కులేరి కిషోర్ కుమార్-కల్పన కుమారుడు సామ్యూల్ (బబ్బి) గ్రాడ్యుయేషన్ సందర్భంగా ఎంఈఓ హరికృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హరికృష్ణ మాట్లాడుతూ చదువులో రాణించిఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువులోరాణించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ప్రోత్సాహం ముఖ్యమైనదని ఎంఈఓ హరికృష్ణ అన్నారు. చదువులో మంచి మార్కులు సాధిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఇంకా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ దాస్ పేట పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ కులేరి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చూపు బిజెపి వైపు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయం

## గర్రెపల్లి నారాయణస్వామి



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 22:** ప్రజల చూపంత బీజేపీ వైపు ఉందని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయమని ఇన్చార్జి గర్రెపల్లి నారాయణస్వామి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ గూడెం జనార్దన్ రెడ్డి లు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున బిజెపి పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త అభ్యర్థుల గెలుపే కాయంగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వారు ఆరోపించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ షకీనాపల్లి శంకరాచారి నాయకులు చల్ల చంద్రమౌళి ఎండి రఫీక్ జిల్లా కార్యవర్గ సభ్యులు నిర్మల ముల్కోజ్ వెంకటేశ్వర్లు ఓబుల శ్రీనివాస్ సల్వాల బాలు జంగా రాజన్న కొమ్ము లక్ష్మణ్ దుమ్ము అశోక్ సిక్కుల శివ మేడిపల్లి సదయ్య గడ్డం అనిల్ వడ్ల మహేందర్ సతీష్ పూసరాజు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుని ఎన్నిక



**కోనరావుపేట: ఏప్రిల్.22(ప్రజా జ్యోతి):** మండలంలోని పల్లిమక్త గ్రామంలో ఆటో యూనియన్ అధ్యక్షులుగా నందగిరి భూమేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఇందులోఉపాధ్యక్షులుగా కీసరీ రాజు ప్రధాన కార్యదర్శిగా బుర్రవేణి పరుశరాములు కోశాధికారి అరుకల కిషన్ కార్యదర్శి శనిగరం పరశురాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# జేఈఈ మెయిన్స్ లో సైనిక్ విద్యార్థుల ప్రతిభ



**చొప్పదండి, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** జె ఈ ఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల/ కళాశాల, రుక్మాపూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలలో మొత్తం 48 మంది విద్యార్థులు మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా 9 మంది విద్యార్థులు జె ఈ ఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. వీరికి నిట్, ట్రిబుల్ ఐటీ, జి ఎఫ్ టి ఐ లలో సీట్లు లభిస్తాయి. అలాగే ఐఐటి ఎంట్రన్స్ కు అర్హులు. 80 పర్సంటేల్ పైగా ఇద్దరు,70కి పైగా ఒక్కరు, 60కి పైగా ఐదుగురు, 50కి పైగా ఒక్కరు సాధించారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ కర్నల్ కెసిరావు, ప్రిన్సిపాల్ కాళహస్తి అభినందించారు.

# పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి





**కోనరావుపేట: ఏప్రిల్.22(ప్రజాజ్యోతి):** మండలం లోని ఎగ్లాస్పుర్ గ్రామం లో నిన్న కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను రాష్ట్ర బీజేపీ నాయకులు, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ సందర్శించారు పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా పథకం ద్వారా కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతుకూ వచ్చే ప్రయోజనాలు అన్ని రైతుకూ చేరేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని అన్నారు.అదేవిధంగా పంట పండించిన ప్రతి రైతుకూ భీమా అందాలని. అలాగే కళ్ళల్లో ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇందులో కోనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాలకార్ బాలాజీ,, గొట్టే రామచంద్రం,మోత్కు మోహన్,నాగరాజు, పల్లం అన్నపూర్ణ,, అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కాసాల మల్లేశం, దుర్గం దిలీప్, గొట్టే ఎల్లం, అవురం తిరుపతి, వికాస్,జిన్న అనిల్,పిల్లి వెంకటి, తీగల జయశ్రీ దేశట్టి చంద్రం,వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ వినోద్ కుమార్ పరామర్శ



**కరీంనగర్‌రూరల్, ఏప్రిల్22,ప్రజాజ్యోతి:** చింతకుంటమాజీఎంపీటీసీ,కొత్తపల్లి వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ కు ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో కాలికి గాయం కాగా ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్,మాజీ ఎంపీ బోయిన్ పల్లి వినోద్ కుమార్ మంగళవారం కరీంనగర్ శాంతి నగర్ లోని తిరుపతి నాయక్ ఇంటికి వెళ్లి పరామర్శించారు,ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమంలో భాగంగా తన కాళ్లకు అయినా గాయాన్ని సైతం లెక్కచేయకుండా రజతోత్సవ సభకు విజయవంతం అవ్వాలని తిరుపతి నాయక్ పడుతున్న తపనకు పార్టీ అధిష్టానం ముందు మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 24 లోపు మండల జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్ గా పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 22:** ఏప్రిల్ 24 లోపు మండల జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్ గా పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో మండల స్థాయి జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్స్ గా పని చేయుటకు అర్హత గల ఉపాధ్యాయ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హత ఆసక్తిగల గెట్ ప్రధానోపాధ్యాయులు , ప్రిన్సిపాల్, టిజిటి, పిజిటి లు, స్కూల్ అసిస్టెంట్ , ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్లు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఏప్రిల్ 24 సాయంత్రం 5:00 లోగా దరఖాస్తులను తగిన సర్టిఫికెట్స్, రిసోర్స్ పర్సన్గా చేసిన సర్టిఫికెట్ ఇతర యాక్టివిటీ సర్టిఫికెట్స్ జతపరిచి విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు. అభ్యర్థులను జిల్లా స్థాయి కమిటీ ఇంటర్వ్యూ డెమో సెషన్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, ఇతర వివరాలకు సమగ్ర శిక్ష జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్ ను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**

**- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు -మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**

**- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -22:** నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే పిల్లలను చేర్చాలి

**– మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 22:** ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన పాఠశాలల్లో మాత్రమే పిల్లలను చేర్చాలని పెద్దపల్లి మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దపల్లి మండలం లోని లిటిల్ క్రియేషన్స్, ఐచ్ పన్ , లక్ష పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరంలోకి ఎటువంటి ఓపెనింగ్ అనుమతులు లేవని, తల్లిదండ్రులు విద్యార్థులను ఆ పాఠశాలలో చేర్పించవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఒకవేళ ప్రైవేటు పాఠశాలలో చేర్పించాలి అనుకుంటే ప్రభుత్వ ఆమోదం పొందిన పాఠశాలలో మాత్రమే చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి గుర్తింపు ఉంది లేనిది తెలుసుకొని గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పాలని మండల విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాగం పేటలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**చొప్పదండి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో పశువైద్యాధికారి నడిగే రామకృష్ణ ఆధ్వర్యంలోఆవులు, గేదెలు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ కొరకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పశు పోషకులకు పశువుల వ్యాధులపై పలు సూచనలు చేశారు. 108 పశువులకు ఈ శిబిరంలో టీకాలు వేసినట్లు డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు.కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది లక్ష్మీ, గోపాల మిత్ర శ్రీనివాస్,పశుమిత్ర స్వప్న ,నవీన్ పశువులకు చికిత్స అందజేశారు. కార్యక్రమంలో చొప్పదండి ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రైతులు మామిడి కనకయ్య, గోపు జనార్దన్ రెడ్డి,బసరవేణి రాజయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలకు ఏర్పాట్లు

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**

**గోదావరిఖని , ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** రాజీవ్ యువ వికాసం పథకం సబ్సిడీ రుణాలు పొందడానికి ధరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేయడానికై బుధవారం నుండి రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు రామగుండం కార్పొరేషన్ కమిషనర్,పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 23 బుధవారం ఉదయం 10 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్ టి పి సి,రామగుండం శాఖలు,ఈ నెల 24 ఉదయం10 గంటలకుస్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా ఫెర్టిలైజర్ సిటీ (మునిసిపల్ కాంప్లెక్స్),జల్లారం,జ్యోతి నగర్ శాఖలు,25 ఉదయం.10.00 గంటలకు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా గోదావరిఖని (శివాజీ నగర్),విఠల్ నగర్,లక్ష్మీ నగర్,ఎస్ సి సి ఎల్ శాఖలకు సంబంధించిన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బ్యాంకు అధికారులు,ఎస్.సి.ఎస్ టి,బి.సి, మైనారిటీ తదితర కార్పొరేషన్ అధికారులు ఈ ఇంటర్వ్యూ లు నిర్వహిస్తారని చెప్పారు.కాగా రోజుకు సుమారు 2వేల మంది అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూ లకు హాజరు కానున్న నేపథ్యంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఇంటర్వ్యూ కు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా కౌంటర్ లు ఏర్పాటు చేశామని,నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు,మెప్మా విభాగం సిబ్బంది ఈ కౌంటర్ ల నిర్వహణ చూడనున్నారని,ఈ పథకానికి నగర పాలక సంస్థ పరిధిలో సుమారు 11,500మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా ఈ నెల 30 వరకు ఆయా బ్యాంకు శాఖల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు కొనసాగనున్నట్లు, అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు ఆధార్,పాన్,రేషన్ కార్డు,ఆదాయ ధృవీకరణ,కుల ధృవీకరణ వెంట తెచ్చుకోవాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

## బాల కార్మిక పాఠశాల విద్యార్థులకు వస్తువుల పంపిణీ



**చొప్పదండి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ బాల కార్మిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిల్ లు మంగళవారం పంపిణీ చేశారు. ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లల కు లయన్, కరీంనగర్ రత్నం పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ కుమార్ ఈ కార్యక్రమం చేపట్టారు. బట్టీలలో పనిచేసే చిన్నపిల్లలు విద్యకు దూరంగా ఉంటున్నారని విద్యాభివృద్ధి చెందాలనే కలెక్టర్ సూచనలకు అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ సూచనల మేరకు జిల్లా విద్యాశాఖ ఒరిస్సా నుంచి ఒడియా భాషకు సంబంధించిన పుస్తకాలను తెప్పించి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్, పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వీరేశం, సిఆర్పిలు వీరేశం సురేందర్,రమేష్ లు పాల్గొన్నారు.

# "భూ" సమస్యలకు "భారతి" పరిష్కారం

- సాదా బైనామాల క్లిష్టతకు శాశ్వత పరిష్కార దారి
- ప్రతి భూమికి 'భూదార్' ఆధార్ మాదిరిగానే గుర్తింపు
- రెవెన్యూలో పారదర్శకతకు గ్రామ పరిపాలన అధికారి
- అపీల్స్‌కు దశలవారీ అవకాశాలు భూ హక్కులకు న్యాయబలం

**రామగిరి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) :**
భూముల రికార్డుల సరళీకరణ, భూ వివాదాల పరిష్కారానికి దోహదపడేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పై అవగాహన కల్పించే కార్యక్రమం రామగిరిలో సోమవారం నిర్వహించారు. సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "భూ హక్కుల పటిష్టత, భూ రికార్డుల ఆధునీకరణ కోసం రూపొందించిన ఆర్వోఆర్ చట్టం 2025 రాష్ట్రంలో నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది," అని పేర్కొన్నారు. **భూ హక్కులకు 'భూదార్' భూమికి గుర్తింపు సంఖ్య :**భూమికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యగా 'భూదార్' ను తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇది వ్యక్తికి ఆధార్ ఉన్నట్లే భూమికి గుర్తింపుగా పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ విధానం ద్వారా భూ ఆక్రమణలను అరికట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

**గ్రామాల స్థాయిలో పారదర్శక పాలన :**రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించే చర్యలు చేపట్టామని, వారే స్థానిక స్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి కీలకంగా నిలవనున్నారు.

**సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం :**ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను కూడా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం మార్గం వేసిందని కలెక్టర్ తెలిపారు. నిబంధనల మేరకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, రూ.100 అపరాధ రుసుముతో పాటు పత్రాల పరిశీలన అనంతరం హక్కుల పాసుబుక్ జారీ చేయనున్నారు.

**అప్పీల్ వ్యవస్థ వినియోగదారుడికి హక్కుల రక్షణ :**ధరణి వ్యవస్థలో కొరతలుగా కనిపించిన అప్పీల్ వ్యవస్థకు భూ భారతి చట్టం లో స్పష్టత ఇవ్వబడింది. రెవెన్యూ అధికారుల నిర్ణయాలపై జిల్లా కలెక్టర్ వద్దకు, ఆ తర్వాత భూమి ట్రిబ్యునల్ వరకు అప్పీల్ చేయవచ్చని, చివరికి సివిల్ కోర్టుకు వెళ్ళే అవకాశమూ ఉంటుందని కలెక్టర్ వివరించారు.



**పౌరులకోసం ఉచిత న్యాయసహాయం :**ఈ చట్టం కింద దరఖాస్తుదారులకు అవసరమైతే ప్రభుత్వం ఉచిత న్యాయ సలహా అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారిసురేష్, రామగిరి తహసీల్దార్ సుమన్, రైతులు, ప్రజలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా కరపత్రాల పంపిణీ, ప్రజల సందేహ నివృత్తి కోసం అధికారులు అందుబాటులో ఉండే ఏర్పాట్లను కలెక్టర్ వివరించారు.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి) ,ఏప్రిల్ 22:**
యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగంపేట, నవాబ్ పేట, కల్వచర్ల గ్రామాలలో ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు తోలి కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

వడగళ్ల వానతో నష్ట పోయిన రైతులను ఆదుకుంటాం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కోనరావుపేట:ఏప్రిల్.22(ప్రజాజ్యోతి):**
రైతులుఎలాంటిఆందోళన చెందవద్దని వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలో సోమవారం కురిసిన ఆకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను ఆయన మంగళవారం పరిశీలించారు. వడగళ్ల వర్షంతో ఎగ్లాస్ పూరు గ్రామంలో సుమారు 150 ఎకరాలు,కొనరావుపేటలో 40ఏకరాలలో మండలంలో సుమారు 260 ఏకారాల వరకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.రైతులకు జరిగిన నష్టాన్ని తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు అంచన వేసి నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు.సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు.నష్ట పోయిన రైతులను అన్నివిధాల ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను అన్నీ రకాలుగా మోసం చేసిందన్నారు. .ఆయన వెంట తహసిల్దార్ వరలక్ష్మి,ఎంపీడీవో శంకర్ రెడ్డి,డిప్యూటీ తాహసిల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్,ఏ.డి.ఏ రామారావు,మండల వ్యసాయాధికారి సందీప్,ఏ.ఈ.ఓ లు సహజ,రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా వైస్ చైర్మన్ తళ్లపల్లి ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్,డైరెక్టలు ప్రభాకర్ రెడ్డి,అజీమ్ పాషా నాగరాజు లింబయ్య,నాయకులు నరసింహ చారి పోచయ్య దేవరాజు, రైతులు తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందజేత



**చిగురుమామిడి ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లి,అరకాల పల్లెలకు చెందిన 22మంది క్రీడాకారులకు ఇటీవల మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ చిట్యాల మనోహర్ రెడ్డి జ్ఞాపకార్ధము క్రీడా దుస్తులను లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథరెడ్డి మంగళవారం అందజేశారు.గాదె రఘునాథ్ రెడ్డి బావ అరకలపల్లెకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ మనోహర్ రెడ్డి జ్ఞాపకార్ధము వారి కుమారుడు చిట్యాల తిరుమలరెడ్డి క్రీడాకారులకు డ్రెస్ కోడ్ దుస్తులను గ్రామ తాజా మాజీసర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి,లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డితో కలిసి క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తే వారు జాతీయస్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు.గతంలోను లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రితో పాటు క్రీడా దుస్తులను అందిస్తూ సహాయ సహకారాలు ప్రోత్సహిస్తున్నారని రఘునాథరెడ్డిని అభినందించారు.యువకులు క్రీడలలో గెలుపొందుతూ గ్రామానికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గునుకులపల్లి,అరకాలపల్లి క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి
- ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 22:** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# యశోదలో విజయవంతంగా కాంప్లెక్స్ వాస్కులర్ సర్జరీ

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో తీవ్రమైన ఎడమ కాలు నొప్పి, వాపు, ఫుట్ అల్సర్ వంటి గాయాలతో బాధపడుతున్న 52 సంవత్సరాల ఎన్.కృష్ణమూర్తి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు..మంగళవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు.సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ ,ఎండో వాస్కులర్ సర్జన్, డయబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలోని ఉత్తమమైన నిపుణుల బృందం ఎడమ సాధారణ ఇలియాక్ ధమని (సి.ఐ.ఏ) స్టెంటింగ్, సాధారణ తొడ ధమని, ఉపరితల తోడ ధమని (ఎస్.ఎఫ్.ఏ), ఫిమోరల్ అర్ధరీ (ఎస్.ఎఫ్.ఏ. పూర్వ టిబియల్ ఆర్టరీ (ఏ.టి.ఏ) యాంజియోప్లాస్టీ వంటి చికిత్సను ఎటువంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా పూర్తయిందన్నారు.కృష్ణమూర్తి ఎడమ కాలి బొటనవేలుకి గాయం కావడంతో ఎడమ కాలు నొప్పి, వాపు,పాద్లో పుండు వంటి సమస్యలతో 13 నవంబర్ 2024 హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు.పేషంట్ కి పెరిఫెరల్ ఆర్ధరీ డిసీజ్ (పి.ఏ.డి.) ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు.వ్యాధి యొక్క తీవ్రత దృష్ట్యా, అనుభవంతులైన వైద్య బృందం ఐవీ యాంటీబయాటిక్స్ తో చికిత్స అందించినట్లు తెలిపారు.పేషంట్ రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి, లక్షణాల నుండి ఉపశమనం పొందేందుకు స్టంటింగ్,యాఇజియోప్లాస్టితో సహా సమర్ధవంతమైన వాస్కులర్ సర్జరీని చేయడం జరిగిందన్నారు.ఈ కేసు ముదిరిన వయస్సు,మధుమేహంతో కూడిన తీవ్రమైన పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధికి ఒక అద్భుతమైన ఉదహరణ అని తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక ,నిర్ధారనతో మేము రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించగలిగామని తెలిపారు.అనుభవంతులైన వైద్యుల పర్యవేక్షణలో కృష్ణమూర్తి త్వరగా కోలుకుని నవంబర్ - 18, 2024 న డిశ్చార్జ్ అయ్యారన్నారు.గత 30 సంవత్సరాలుగాహైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగాడ, మలక్పేట, హైటిక్ సిటీ), 5వేల పడకలు కలిగి ఉన్న అతి పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యలచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పోరేట్ వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు.పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుందన్నారు. అరుదైన,సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తున్నామని వివరించారు.యశోద హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.




# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**కోనరావుపేట: ఏప్రిల్.22(ప్రజా జ్యోతి):** మరిమడ్ల గ్రామం లోనీ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధికా జైశ్వాల్ గారు రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ ఉన్నత స్థాయికి ఎదగడానికి సోపానమని , విద్యార్థిని విద్యార్థులు చట్టాల గురించి అవగాహన పెంచుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని , సోషల్ మీడియాని దూరంగా ఉంచడం, యోగ అభ్యాసం వల్ల భావోద్వేగాలు నియంత్రణలో ఉంచుకొని చక్కగా చదువుకోవాలని ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను ఉపయోగించుకొని ఉన్నత విద్యాభ్యాసం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలకు ఆమె సమాధానం ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్ ఆడెపు వేణు కాలేజ్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యమ పార్టీకి ఇరవై ఐదేళ్లు

స్వర్ణయుగాన్ని తలపించిన కేసీఆర్ పదేళ్ల పాలన
తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్
తెలంగాణ ప్రజలకు అండా-గులాబీ జెండా
27న గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలి
మహా కుంభమేళా తలపించే విధంగా బిఆర్ఎస్ రజతోత్సవ సభ
సుంకె రవిశంకర్‌మాజీ ఎమ్మెల్యే



చొప్పదండి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి): ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,సభకు ప్రజలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చొప్పదండి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు.ఈ 16 నెల కాలంలో రైతులు,కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసిబూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని సూచించారు.

## గర్భిణీలకు, బాలింతలకు పోషన్ పక్వాడ కార్యక్రమం



చొప్పదండి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి): చొప్పదండిలోని 4, 13 వార్డులలో మంగళవారం పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.అభ్యుదయ, భారత మాత( ఏ ఎల్ ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పోషకాలు, పౌష్టికాహారం గురించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్, వి ఓ ఏ లు లక్ష్మి, పుష్ప, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఢిల్లీ జూనియర్ కళాశాల







కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఢిల్లీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిబ కనబరిచారు. ఈ సందర్భంగా ఢిల్లీ జూనియర్ కాలేజ్, ఐఐటి నీట్ అకాడమీ, డిఫెన్స్ అకాడమీ, విద్యా సంస్థల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి ఇంటర్ ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిరంతర పర్యవేక్షణతో పాటు విద్యార్థుల పట్టుదల, కృషి, చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు.మా విద్యార్థులు మొదటి సంవత్సరం ఎంపిసి లో 467, 466, 465 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో 990, 989 మార్కులు అదేవిధంగా మొదటి సంవత్సరం సి ఈ సి. లో 488 మార్కులు, ద్వితీయ సంవత్సరం సి ఈ సి .లో 942 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ్ఞ కనబరిచారు. కళాశాల చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

– 36ఏండ్లుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన శారద.

-ఘనంగా ఎచ్ఎం పశ్చిమట్ల శారద ఉద్యోగ విరమణ వేడుకలు



చిగురుమామిడి ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పని చేసినప్పుడే ప్రజల్లో తగిన గుర్తింపు ఉంటుందని,ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఒక్కరు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని చిగురుమామిడి మండల విద్యాధికారి పావని పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పశ్చిమట్ల శారద ఉద్యోగ విరమణ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు హాజరై మాట్లాడుతూ 36సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించి,వారి అభివృద్ధికి శారద ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇందుర్తి గ్రామంతోపాటు సుల్తానాబాద్,పాలకుర్తి, నవాబుపేట,బంజరుపల్లె,ధర్మారం ,పందిళ్ళ,జగ్గారావుపేట తదితర గ్రామాల పాఠశాలల్లో పిల్లలకు విద్యనందించారని చెప్పారు.ప్రధానోపాధ్యాయురాలు శారద ఎంతో మందికి ఆదర్శమని ఉపాధ్యాయురాలుగాఎంతోమంది విద్యార్థుల ఆదరాభిమానాలను చురగొన్నారని చెప్పారు. క్రమశిక్షణ వృత్తినిబంధతో సహచర ఉద్యోగులతో పనిచేసి వృత్తి ధర్మాన్ని విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు. శారద పురుషోత్తం రాములు జీవితం ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల తోటి ఉపాధ్యాయులు,విద్యార్థులు, అభిమానులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జయప్రద, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఉషా,శారద కుమారుడు విష్ణువర్ధన్,పలు ఉపాధ్యాయ సంఘాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయభేరి

-అంకిత భావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదు -శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి): మంగళవారం ప్రకటించినబడిన ఇంటర్-2025 ప్రథమ, ద్వితీయ ఫలితాలలో మా కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారు. బుధవారం నాడు ప్రకటించిన ఫలితాలలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పూల బొకెలతో సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారు. అంకిత భావంతో కృషి చేస్తే... సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. ప్రతిభావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితాలలో యం.పి.సి విభాగంలో 1000 గాను ఆర్ వైష్ణవి 993, ఎ. లాస్యికా 992, జి. శ్రీనిత్య 991, పి. భరత్ రెడ్డి 991, ఇ. అకిరానందన్ 991, బైపిసి విభాగంలో ఎ. అభ్యుదయ 994, ఎన్. భార్గవి 992, పి. స్ఫూర్తిశ్రీ 990, బి. రోహిత్ 990. సిఇసి విభాగంలో ఎ. మధుమిత 961, యంఇసి విభాగంలో మెరుగు భానుప్రకాశ్ 951. మొదటి సంవత్సర ఫలితాలలో యం.పి.సి. నందు ఎ. లక్ష్మీహాసిని 468, జి. శ్రీహిత 467, పి. హాసిని రావు 467, యం. సాత్విక 467, జి. శ్రీనిధి 467, కె. మైత్రి 467, 466 నందు 22 విద్యార్థులు, 465 నందు 14 విద్యార్థులు బైపిసి విభాగంలో ఈ. అఖిల 437, ఔష సినివాసన్ 437, యస్ విష్ణు 436, వి. లహరి 436, అర్ అక్షయశ్రీ 436, సిహెచ్. కార్తిక్ 436, 430 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 13, యంఇసి. విభాగంలో ఎల్ కమలేశ్ కుమార్ 474, సూర మనీష 470. సిఇసి విభాగంలో టి. హరిణి 492, కె. అంజలి 491 మార్కులు సాధించారు.నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుపుతున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూఫ్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆహ్లదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్తమ బోధన విద్యార్థుల పట్టుదల, అహర్నిషల కృషి ఫలితంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు, అత్యుత్తమ ఫలితాలతో విజయం సాధించారని తెలిపారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటి జెఈఈ తదితర పోటి పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని తెలిపారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి , రాధాక్రిష్ణ, మోహన్ రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన



చొప్పదండి ,ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి): చొప్పదండి అగ్నిమాపక అధికారి పి.పవన్ ఆధ్వర్యం లో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులకు మంగళవారంఅగ్ని ప్రమాదాలపట్లఅవగాహనకల్పించారు.విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు ఎన్ని రకాలు ఏ విధమైన అగ్ని ప్రమాదం లో ఎలాంటి నివారణ చెయ్యాలో ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాలిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపకసిబ్బందికె.వెంకటేష్ డి .సాగర్ ఎం.మనోహర్ కె.సతీష్ టి.సందీప్ సైనిక్ స్కూల్ డైరెక్టర్ కె సి రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీమేధావి విజయభేరి

### అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు



**చిగురుమామిడి ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ విద్యాశాఖ ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో హనుమకొండలోని శ్రీ మేధావి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని కళాశాల డైరెక్టర్లు సీఎ కందగట్ల శృతి నరేంద్ర లు తెలిపారు.ఎంపీసీ జూనియర్ విభాగంలో భువన కృతి 467,కేతన్ 465,సిద్ధార్థ 462,నందిని 461,సాయి ప్రియ 461,ఎంఈసి విభాగంలో ప్రియాంష్ 495,రోహన్ రెడ్డి 494, విగ్నేష్ 488, వైష్ణవి485 సిఈసి విభాగంలో బి. విశాల్ 484,వినయ్ కుమార్ 475ఎంపీసీ సీనియర్ విభాగంలో విజయ్ కుమార్ 989,హరిణి 985,పావని 979,సీనియర్ బైపీసీ విభాగంలో స్ఫూర్తి 978,వేణాదేవి 972 సీనియర్ ఎంఈసి విభాగంలో 975సుష్మ మార్కులు సాధించారని తెలిపారు.అత్యుత్తమైన ప్రణాళికతో ఈ ఫలితాలు సాధించారని,ఐఐటి, నీట్,ఎఫ్ సెట్ ఇలాంటి జాతీయ పరీక్షలలో తమ కళాశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల ను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు గంప రవికుమార్,నరేష్ కోరే, వల్లాల రమేష్ కుమార్, జంగపల్లి సతీష్ తాటిపల్లి శ్రీధర్,నరేష్ అద్వాల స్వామి వైనాల, చింత సతీష్, కుంభం నరేష్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, గుండేటి సంపత్ కుమార్, స్వాతి, స్రవంతి,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**కొనరావుపేట: ఏప్రిల్.22(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి ఎంపీసీ 2 %అం% ఇయర్లో డి. జస్వన 987/1000 నీ జ్ఞాపికతో ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి అభినందించారు అలాగే ఎంపీసీ సెకండ్ ఇయర్ లో దాసరి జస్వనా 987/1000పల్లి శ్రీవల్లి 972/1000 కుడుకల అమూల్య 971/1000 బైపిసి సెకండ్ ఇయర్ లో బుర్రవేణి శ్రీజ 984/1000 వంకాయల సంజన 967/1000 చక్రాల సిరివెన్నెల 955/1000 ఎంపీసీ ఫస్ట్ ఇయర్లో దుండిగల వైష్ణవి 452/470 బోయిని అక్షయ 440/470 బైపిసి ఫస్ట్ ఇయర్లో సుధ గాని సాత్విక 344/440 మొత్తం సెకండ్ ఇయర్ లో119 విద్యార్థులకు 82 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు మొత్తం 75% ఉత్తీర్ణత సాధించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జగిత్యాల రూరల్, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:**జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కోనాపూర్ పెంబట్ల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఈకార్యక్రమంలో అధికారులు,నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్ రైతులతో కలెక్టర్ సమావేశం



**పెద్దపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** పరిశ్రమ విస్తరణ పేరుతో తమ భూములతో పాటు, జీవించే హక్కును సైతం కోల్పోతున్నామనే ఆవేదనతో, గత కొద్ది రోజులుగా రాజాపూర్ గ్రామ ప్రజలు పోరాటం చేస్తున్నారు. సింగరేణి బొగ్గు ప్రాజెక్టు విస్తరణ నేపథ్యంలో తమ జీవనోపాధికి ముప్పు తప్పదని, బొగ్గు ఉత్పత్తి కోసం చేస్తున్న పేలుళ్లతో నిత్యం భయపడుతున్న గ్రామస్తులు సోమవారం గ్రామంలో ఒక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, తమ బాధలను గట్టిగా వినిపించారు. "సమస్యలపై ప్రశ్నలు అడిగినందుకు కేసుల పాలయ్యాం. న్యాయం కోరితే శిక్షలే దక్కుతున్నాయి." అని సింగరేణి అధికారుల తీరుపై గట్టి విమర్శలు చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల పక్షాన ఉండాల్సినపుడు, పరిశ్రమల వైపు మొగ్గు చూపుతోందని ఆరోపించారు. ఈ సంఘటనలపై స్పందనగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం రాజాపూర్ గ్రామాన్ని సందర్శించి ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. ప్రజల ఆందోళనలు, డిమాండ్లను స్వయంగా విని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ, "పునరావాసం అనేది సమయపూర్వకమైన ప్రక్రియ. గ్రామ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. అవసరమైన భూముల విషయమై చర్చలు కొనసాగిస్తున్నాం." అని పేర్కొన్నారు. అయితే, ఇప్పటికే తమ భూములపై భద్రత లేదని భావిస్తున్న రైతులు, ఈ భేటీతో తృప్తిగా లేరన్నది స్పష్టమైంది."పాత మాటలే మళ్లీ వినిపిస్తున్నాయనీ, చర్యలు లేకపోతే భరోసాలు ఎంత ఇచ్చినా ఉపయోగం లేదని ఒక యువ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రాష్ట్రానికి వెలుగు పంపే బొగ్గు, మాకు మాత్రం నిస్సత్తువైన చీకటి ఇవ్వడం న్యాయమా?" అనీ తమ గోడును వెలుబుచ్చుతున్నారు.

## రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అన్ని విభాగాల్లో "అల్ఫోర్స్" జయకేతనం




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):** మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల కు చెందిన వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించారు.సీనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ. విభాగంలో 1000 మార్కులకు గాను జె. అంజనా 997 మార్కులు సాధించి రాష్ట్రములో అగ్రగామిగా నిలవడం జరిగింది. 11 మంది విద్యార్థులు 990, అపై మార్కులు సాధించారు.ఎంపీసీ. విభాగంలో 1000 మార్కులకు కె. రుత్విక్ 996 రాష్ట్రములో అత్యున్నత స్థానంలో నిలవగా పి. శ్రీనిత్యరెడ్డి 995 యమ్. రుత్విక 995, ఎ. లక్ష్మీప్రసన్న 995, ఎస్. సేవిత 994, వి.ఋషికేష్ 994, యమ్. అక్షత 994, వి.సాహితి 994 ఎస్. కార్తికేయ 994. జి. లక్ష్మీప్రసన్న 994. కె. వర్షిణి 994, యమ్. కీర్తి 994 మార్కులు సాధించి ఉన్నతస్థానంలో నిలిచారు. 128 మంది విద్యార్థులు 990 ఆపైన మార్కులు సాధించడం విశేషం, 900 ఆపై మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 2293.ఎం ఇ సి. విభాగంలోను 1000 మార్కులకు గాను వి. అక్షయ్యవర్ధన్ 988. వి. రిషీత 988, మార్కులు సాధించారు.సిఇసి. విభాగంలోను 1000 మార్కులకు గాను బి. గ్రీష్మా 987 మార్కులు సాధించారు.జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎస్. లహరి 468 హప్సహస్నాన్ 468, తహూరా నూర్ 468. టి. అన్విత రేడ్డి 468 సి. హెచ్. అమతేరాజ్ 468, పి. కిర్తిశ్రీ 468, జె. ప్రసూనాశ్రీ 468 ఎన్. క్రిష్ణవేణి 468, జి. తరుణ్ 468, డి. నాగాసాగర్ 468, జె.ప్రణవ్ 468, జి. సూర్యప్రకాశ్ 468, ఎ. శశివర్ధన్రెడ్డి 468, ఎల్. హాసిని 468, యమ్. శ్వేత 468, కె. పల్లవి 468, కె. అనుపమ 468, ఏ నిచిత 468, జి. తరుణ్ 468 జి. లక్ష్మీప్రియ 468, మొత్తం 20 మంది విద్యార్థులు 468 మార్కులు సాధించి అత్యుత్తమ స్థానంలో నిలిచారు. 66 మంది విద్యార్థులు 467 మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని పెంచారు.బైపిసి. విభాగంలో 440 మార్కులకు గాను నభిలాతరీమ్ 438, జోహ మహవీష్ 438, సామాపిరదోష్ 438 మార్కులు సాధించారు. 10 మంది విద్యార్థులు 437 అపై మార్కులు సాధించారు. ఎం ఇ సి. విభాగంలో 500 మార్కులకు గాను ఆర్. చిద్విలాస 491, మార్కులు, మరియు సిఇసి. విభాగంలో 500 మార్కులకు గాను పి. భవజ్ఞ 493 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులకు అత్యుత్తమ విద్యద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని నాణ్యమైన భోధన ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చు దానికి నిదర్శనం నేటి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలే అని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని అన్న.ఇటీవల ప్రకటించబడిన ఐ.ఐ.టి మెయిన్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా




రాణించారని, రాబోయే నీట్, ఎమ్సెట్ ఫలితాలలో కూడ అఖండ విజయం సాధిస్తారని నా ప్రగాఢ విశ్వాసం. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగిందన్నారు. ఇంటర్ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులఎంపిక

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి**

**భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి**

**ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ గడువు పొడిగింపు ఉండదు**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**




**కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జిం3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.



## భూసమస్యల పరిష్కారానికి 'భూ భారతి

**జగిత్యాలరూరల్,ఏప్రిల్22,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,కలెక్టర్ సత్య ప్రసాద్ అనంతరం సారంగాపూర్ మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 15 లక్షల56 వేల రూపాయల విలువగల చెక్కులను,17 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు.భూ సమస్యల సత్వర పరిష్కారానికి 'భూభారతి' పరిష్కారం చూపుతుందని అన్నారు. భూభారతి చట్టం భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా నష్ట పోయారని, స్థానికంగా భూ సమస్యలు పరిష్కరించే అవకాశం లేకూడా ఉండేదని,కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాయులుగా ఉండి పోయారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. భూ యజమానులకు లాభం చేకూర్చే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రూ.500 సిలిండర్ రాయితీ, 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం, పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ, ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. భూమి పటం ఏర్పాటు ద్వారా భూ యజమానులు భూ హక్కులు భద్రంగా ఉంటాయని ప్రజల్లో అపోహలు తొలగించే విధంగా అధికారులు కృషి చేయాలని ,రెవెన్యూ సదస్సులు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ప్రతి ఏటా డిసెంబర్ 31 నాడు రెవెన్యూ రికార్డులు భద్ర పరచడం,ఆన్లైన్ ద్వారా ప్రజల ముందు ఉంచడం గొప్ప విషయం అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,ఎమ్మార్వో జమీర్,ఎంపిడిఓ గంగాధర్,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## ఏప్రిల్ 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభా సమావేశం గూర్చి ముఖ్య నాయకులు ఇన్చార్జ్ నాయకుల తో సమావేశం

**జగిత్యాల రూరల్ , ఏప్రిల్22,ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సమావేశం గురించి జగిత్యాల రూరల్ మండల గొల్ల పల్లి మరియు లక్ష్మీపూర్ క్లస్టర్ ముఖ్య నాయకులు మరియు బస్ ఇన్చార్జిలతో సమావేశమై వారికి దిశ నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఏప్రిల్ 27 న ఉదయం ప్రతి గ్రామాలలో పార్టీ జెండా ఎగురవేసి అందరు కలిసి బస్సు ఎక్కి వరంగల్ సభకు బయలుదేరి విజయవంతం చేయాలి.అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అప్పుడైనా, ఇప్పుడైనా,ఎప్పటికైనా బి ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ శ్రీరామ రక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనందరావు తుమ్మ గంగాధర్ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ సర్పంచ్ లు ప్రవీణ్ గౌడ్ గంగారాం మాజీ ఎంపీటీసీ స్వప్న శ్రీనివాస్ సునీతా లక్మన్, పాక్స్ డైరెక్టర్ పొచమళ్ళు నాయకులు విజయ్ వెంకటేష్ గంగారెడ్డి రాంకిషన్ గంగారెడ్డి లక్ష్మణ్ శేఖర్ విజయ్ జనార్ధన్ రామ స్వామి నరేష్ రాజు కందుల శేఖర్ తిరుపతి యూత్ నాయకులు హరీష్ సన్నిత్ రావు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఉషన్న పల్లె పాఠశాలకు ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ షిప్ అవార్డు



**కాల్వ శ్రీరాంపూర్(ప్రజాజ్యోతి)ఏప్రిల్ 22:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లె గ్రామ ఆంగ్ల మధ్య మప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ షిప్ అవార్డుకు ఎంపికైంది ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయుడు సురేష్ కుమారులు ఈ అవార్డును పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాధికారి మాధవి చేతులమీదుగా అవార్డును మంగళవారం రోజున అందుకున్నారు వారిని మండల విద్యాధికారి సిరిమల మహేష్ హెచ్ఎం నరేడ్ల సునీత స్కూల్ చైర్మన్ పెండ్లి స్వరూప తదితరులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో స్రవంతి కళశాల విద్యార్థుల విజయ దుందుభి



**జమ్మికుంట, ఏప్రిల్22 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఇంటర్ బోర్డ్ మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పుల్లూరి సంపత్ రావు, నడిపెల్లి శ్రీనివాస్ రావు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన రావుల అనుదీప్ 1000 మార్కులకు గాను 988 మార్కులు, బి, సిఇసి కి చెందిన మోటపోతుల శ్రీజన్ 1000 మార్కులకు గాను 924 మార్కులు, ఇంటర్ ప్రథమ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన ఎండి అస్లాం, అభినయ్ 470 మార్కులకు గాను 440 మార్కులు, సీఈసీ కి చెందిన గుంపుల మానస 500 మార్కులకు గాను 476 మార్కులు, మెరుగు రక్షిత 464 మార్కులు సాధించారని తెలిపారు. వీరిని కళాశాల అధ్యాపకులు విజయ్, రహమాన్, దొరబాబు, సమ్మయ్య, రాజేందర్, తదితరులు అభినందించారు..

## ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**కళాశాల ప్రిన్సిపాల్ డి. అయిలయ్య**





**జమ్మికుంట, ఏప్రిల్22( ప్రజాజ్యోతి):** ఇంటర్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో స్థానిక టేకుర్తి మోడల్ కళాశాల విద్యార్థులు ఉన్నత ప్రతిభ కనబరచారని ప్రిన్సిపల్ డి. అయిలయ్య పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన వై.రామ్ చరణ్ తేజ 1000 మార్కులకు గాను 943 మార్కులు బి. శృతి 732 మార్కులు సాధించగా,బైపిసి కి చెందిన ఆర్. ఉషశ్రీ 893 మార్కులు టి. పల్లవి 774 మార్కులు, సిఇసి కి చెందిన జి. అమృత 665 మార్కులు సాధించారని, ఇంటర్ ప్రథమ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన బి. మౌనిక 470 మార్కులకు గాను 411 మార్కులు,బి.హరినిత 400 మార్కులు సాధించగా బైపిసికి చెందిన వై. సూర్య తేజ 440 మార్కులకు గాను 391 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం మంగళవారం నాడు అభినందించారు.

## పట్టణాన్ని సర్వాంగ సుందరంగా, స్వచ్ఛమైన జమ్మికుంటగా తీర్చిదిద్దుతాం

**వారం రోజుల్లో పట్టణంలో లైటింగ్ పనులు పూర్తి చేస్తాం**

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, ఏప్రిల్22( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణ ప్రజల, స్థానిక నేతల సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలు చేయడంలో ఇప్పటికీ ముందు వరుసలో నిలిచామని, అందులో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీని సుందరంగా, స్వచ్ఛ జమ్మికుంటగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్.ఓ.ఆర్ బ్రిడ్జి పై ఏర్పాటు చేసిన స్ట్రిప్ లైట్ లను కమిషనర్ మహమ్మద్ అయాజ్, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, టి.పి.ఓ శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం లతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో వరుస రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పట్టణ నడిబొడ్డున గల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న పోల్స్ లకు లైట్ ఫిట్టింగ్ తో పాటు పోల్స్ కు స్ట్రిప్ లైట్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. పట్టణ సుందరీకరణకు పట్టణ వాసులతో పాటు స్థానిక నేతలు, మీడియా మిత్రుల సహకారం ఎంతో ఉందన్నారు. పట్టణంలో కొనోకర్పస్ చెట్లను తొలగించామని, పట్టణంలో లైటింగ్ పనులు నేడు మొదలైందని, వారం రోజుల్లో లైటింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో పరిశుద్ధ్య పనులు, సుందరీకరణ పనులకు సహకరిస్తున్న పట్టణ ప్రజలు, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. 5% రిబేట్ లో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ 151మున్సిపాలిటీలలో ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి మారుతున్న చదువులు అవసరం

**-పిన్నాకిల్ ప్లస్ తో లోటస్ పాండ్ పాఠశాల అనుసంధానం**

**-విద్యార్థులకు డిజిటలైజేషన్ లో విద్యాబోధన**

**-కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు**



**జమ్మికుంట, ఏప్రిల్22( ప్రజాజ్యోతి):** మారుతున్న కాలానికి మారుతున్న చదువులు అవసరమని లోటస్ పాండ్ పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అన్నారు.. జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లోటస్ పాండ్ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 4వ తరగతి వరకు చదివిస్తున్న తల్లిదండ్రులకు, విద్యార్థుల కు సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుందని దానికి అనుగుణంగా విద్యార్థులకు విద్యను అందించడంలో పెను మార్పులు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.. ఇందుకోసం వచ్చే సంవత్సరం నుంచి లోటస్ పాండ్ స్కూల్ లో పిన్నాకిల్ ప్లస్ ప్రోగ్రాం ప్రవేశపెడుతున్నామని తెలిపారు.. దీని ద్వారా ప్రతి క్లాసులో డిజిటలైజేషన్ స్క్రీన్ పై టీచర్ తన వద్ద ఉన్న ట్యాబ్ తో విద్యార్థులకి క్లాసులను వివరిస్తూ విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు కనీసం ఒక గంట సమయం కేటాయిస్తూ విద్యార్థులు చదువులో ఏ విధంగా ఉన్నారో పర్యవేక్షణ చేయాలని దీని ద్వారా విద్యార్థులలో చదవాలనే తపన పెరుగుతుందని వారు సూచించారు.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పినాకిల్ సంస్థ అందించే డిజిటల్ క్లాసులతోపాటు టీచర్ల వ్యక్తిగత పర్యవేక్షణతో విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా లోటస్ పాండ్ పాఠశాల యాజమాన్యం ముందుకు వెళ్తుందని దీనికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.అనంతరం పిన్నాకిల్ సంస్థ ప్రతినిధులు సతీష్, నరేశ్ నిపుణులు మాట్లాడుతూ.. పిన్నాకిల్ నుంచి నేషనల్ కారిక్రులం ఫ్రేం వర్క్ జాతీయ విద్యావిధానం 2020 అనుసరించి టెక్స్ట్ బుక్స్ రూపొందించామని, బోధనా పద్ధతులు ఆడియో విజువల్ రూపంలో ఉంటాయని,ప్రతి క్లాస్ రూంలో టీవీ ఉంటుందని, టీచర్లకు టాబ్ ఉంటుందని, తల్లిదండ్రులకు,విద్యార్థులకు ప్రత్యేక ఆప్స్ ఉంటాయని వివరించారు.తల్లిదండ్రులకు ఎలాంటి సందేహాలు ఉన్న అప్ ద్వారా నివృత్తి చేయవచ్చునని అన్నారు . సుమారు మూడు వందల మంది తల్లిదండ్రులు, స్కూల్ టీచర్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఆ కుటుంబాల్లో మళ్లీ వెలిగిన దీపం



**రామగిరి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) :** విధుల్లో ఉండగానే అనారోగ్యం పాలై మెడికల్ ఇన్వాలిడేషన్ అయినవారు%% విధుల్లోనే ప్రాణాలు విడిచిన వారు%% వీరి కుటుంబాల్లో ఒకటే కల %-% తమ పిల్లలెవ్వరైనా ఆ ఉద్యోగాన్ని కొనసాగించాలని., అదీ కారుణ్య నియామకం రూపంలో సింగరేణి ఉద్యోగులకు ఆ అవకాశం ఇచ్చింది. మంగళవారం రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎనిమిది మందికి కారుణ్య నియామకం ద్వారా సింగరేణి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం-3 జీఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ "సింగరేణి ఉద్యోగం అంటే కేవలం జీవనోపాధి కాదు. ఇది ఒక భద్రత, ఒక గౌరవం. ఇలాంటి అవకాశం రావడం ఒక వరం లాంటిది. కాబట్టి, ప్రతి ఉద్యోగి దీన్ని బాధ్యతగా భావించి తన కర్తవ్యాన్ని సత్ఫలితాలతో నిర్వర్తించాలి" అని అన్నారు. "ఉన్నత చదువులు చదివిన వారైనా, సింగరేణిలో ఒక బదిలీ వర్కర్గా మొదలు పెట్టడం కూడా గర్వించదగిన విషయమే. ఎందుకంటే ఇది ఓ స్థిరమైన జీవనాధారం. కానీ అదే స్థిరత్వం, శ్రమతో కూడిన నిబద్ధతను కోరుతుంది. అధికారుల మార్గదర్శనాన్ని పాటిస్తూ, సీనియర్లను గౌరవిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. అప్పుడు మాత్రమే ఈ ఉద్యోగం ఆశించిన జీవితం ఇస్తుంది," అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రరెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపీఎం వి.సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో తమకు ప్రాణభయం.. రక్షణ కల్పించండి

**కౌశిక్ రెడ్డి పై సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**



**జమ్మికుంట, ఏప్రిల్22 (ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తూ తన భర్త మనోజ్ రెడ్డి ని బెదిరింపులకు గురిచేస్తున్నాడంటూ కట్టా ఉమాదేవి అనే మహిళా హన్మకొండ సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈనెల 21 ఫిర్యాదు చేయగా మంగళవారం సుబేదారి పోలీస్ స్టేషన్ పోలీసులు ఆమె ఇచ్చిన ఫిర్యాదు రిజిస్ట్రేషన్ చేశారు. ఉమాదేవి ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. హన్మకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన మనోజ్ రెడ్డి కమలపూర్ మండలం వంగపల్లి వద్ద క్వారీ నిర్వహిస్తున్నాడు. ఈ క్వారీ నిర్వహిస్తున్నందుకు తనకు డబ్బులు చెల్లించాలని ఎమ్మెల్యే గతంలోనే భయబ్రాంతులకు గురి చేయగా రూ.25లక్షలను చెల్లించామని, అయితే మరో రూ.50లక్షలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యే ఈనెల 18న తన భర్తకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు.. డబ్బులు చెల్లించకుంటే తన భర్తను, కుటుంబ సభ్యులను చంపేస్తామని ఎమ్మెల్యే బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో తమకు ప్రాణభయం ఉందని, తమకు రక్షణ కల్పించడంతో పాటు చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుని భయబ్రాంతులకు గురి చేస్తున్న ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమాదేవి ఫిర్యాదులో కోరారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బీఎన్ ఎస్ 308(2), 308(4), 352 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**-రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు.**




**జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 22, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 ఇంటర్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో సత్తా చాటారు.ఫస్ట్ ఇయర్ బైపిసి సాంబారు హిమవర్షిని 433/440 స్టేట్ 3 వ ర్యాంక్,బైపీసీ 2 ఇయర్. గడిపెల్లి హాసిని 990/1000 , ఎంపీసీ సెకండ్ ఇయర్.శ్రీమంతుల లాస్య 989/1000 ఎంపీసీ మొదటి ఇయర్శ్రీపాద మీనాక్షి. 462/470,బోరంగల్ల హంసిక.462/470, గుమ్ముల రోహిత.462/470, చిట్యాల చరణ్య 462/470 సిఇసి రెండవ ఇయర్ ఆకుల సాత్విక 946/1000 మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగా విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపి, అభినందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణానికి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకు రావడం మన జగిత్యాల కు గర్వకారణం అని కళాశాల ను అత్యంత క్రమశిక్షణ తో ఎలాంటి లాభాపెక్ష లేకుండా విద్యార్థులకు మంచి చదువు చెపుతున్న కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ లను, విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడు విజిగిరి రాజు,**

**-ప్రధానకార్యదర్శి కొత్తగట్టు భాస్కర్**




**జమ్మికుంట, ఏప్రిల్22 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండల కేంద్రంలో జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నీలముండయ్య నాయి, ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్ నాయిఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష ప్రధానకార్యదర్శుల ఎన్నికలు నిర్వహించారు.. జమ్మికుంట మండల అధ్యక్షుడు గా విజ్జిగిరి రాజు ని ఓటు ద్వారా సభ్యులు ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొత్తగట్టు భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు విజిగిరి రాజు ప్రధాన కార్యదర్శి కొత్తగట్టు భాస్కర్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తమ ఎన్నికకు కృషి చేసినందుకు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో నాయి బ్రాహ్మణ సేవా సంఘం బలోపేతానికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సభ్యుల యొక్క కష్టసుఖాల్లో తమ వంతుగా పాలుపంచుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలముండయ్య నాయి, ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్ నాయి, గౌరవ అధ్యక్షులు ఆవుదుర్తి లక్ష్మణ్ కుమార్, అధ్యక్షులు అబాదాసు, జిల్లా ఉపాధ్యక్షులు కంది రమేష్, మాజీ అధ్యక్షులు ముత్యాల శ్రీహరి, దామెర శేఖరు ఉపాధ్యక్షులు ముత్యాల రాజయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 22:**బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే దిశగా పాటుపడాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ కార్యకర్తలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఈర్ల శంకర్ కావేటి రాజగోపాల్ సోమవారపు లావణ్య జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉప్పుల కుమార్ తోట శ్రీధర్ గరిడే కిషన్ పిల్లల మరి రాములు పూరెల్ల దిలీప్ పంజాల సతీష్ కారు పాకల శంకర్ కొత్తగట్టు నాగరాజు తిరుపతి

# వ్యవసాయ మార్కెట్ ని సందర్శించిన ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ రిసర్చ్ స్కాలర్స్




**జమ్మికుంట, ఏప్రిల్22( ప్రజాజ్యోతి )::** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ని ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ నుండి రిసర్చ్ స్కాలర్స్ హర్షిత, రంజిని మంగళవారం సందర్శించారు.. తెలంగాణ రాష్ట్రము లో ఉన్నటువంటి వివిధ వ్యవసాయ మార్కెట్ల ను సందర్శించి వాటి పని తీరు తెలుసుకుంటున్నారు. జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డ్ ను సందర్శించి రోజు జరిగే క్రయ విక్రయాలను పరిశీలించి విధి విధానాల గురించి, కాటన్ ఉత్పత్తి, జీన్నింగ్ మిల్స్ గురించి తెలుసుకున్నారు. వీరి వెంట మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం,వైస్ - చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎస్. రాజా, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఛాంపియన్ షిప్ పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట, ఏప్రిల్22( ప్రజాజ్యోతి ):**



తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ నిర్వహిస్తున్న మెగా ఛాంపియన్ షిప్ 2025 పోటీలను విజయవంతం చేయాలని జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు..మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ తో పాటు కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ ఈనెల 26, 27 తేదీలలో జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు క్లాసికల్ వెస్ట్రన్ జానపదం మిమిక్రీ, పాటల పోటీలను ఈ ప్రాంత కళాకారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, గ్రౌండ్ మాస్టర్ కలేగుర సంతోష్, ఆర్గనైజర్ చంటి తదితరులు పాల్గొన్నారు.